# 434.

పల్లవి:ఆ కలువరి మార్గములో - యేసు సిలువను మోసెను (2)
రక్షణనివ్వను ఓ సోదరా - నెమ్మదినివ్వను ఓ సోదరీ (2)

1. గరుకు రాళ్ళ మార్గములో - బరువు సిలువను మోసెను(2)
కొరడాలతో కొట్టిరి - దేహమంత చీలెను (2) ॥ఆ॥

2. మేకులు కొట్టిరి కాళ్ళకు - తలకు ముండ్ల కిరీటము
యేసు రక్తము నదివలె -సిలువపై నుండి ప్రవహించె ॥ఆ॥

3. హృదయ తలుపు తట్టుచున్నాడు - తెరువుము నీ హృదయము
చేర్చుకొనుము యేసుని - శాంతి నీకు వచ్చును ॥ఆ॥

4. గాయపడిన చేతులు చాచి - ప్రభువు పిలుచుచుండెను
రమ్ము నేడే యేసు నొద్దకు - నెమ్మది నీకు దొరకును ॥ఆ॥

5. ఆ పాపములోనే యుందువా - పాపము వలన మరణము
నీ పాపములను ఒప్పుకో - కడుగును యేసు రక్తము ॥ఆ॥